# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 189 శనివారం 17 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5




ఇస్రో బృందానికి

## కేటీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ వాహన నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. మొత్తం 17 నిమిషాల పాటు ఈ ప్రయోగం సాగింది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్(ఈవోఐఆర్) పేలోడ్ మిడ్ -వేవ్, లాంగ్ వేవ్

2లో

# వాజ్‌పేయికి నివాళులు

## అర్పించిన ప్రధాని మోడీ మరియు ప్రముఖులు



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాదీ్వ అటల్ వద్ద

మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యం

- విలీనం అయిన వెంటనే కేసీఆర్‌కు గవర్నర్ పదవి
- కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుంది
- రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2లో

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినాఅది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి

## ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం



అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారంనాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-8 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిందన్నారు. మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారన్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోగజనకరమన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంతరిక్షం రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విషయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## నారాయణపేట జిల్లాలో అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి

నారాయణపేట, తెలంగాణ ముచ్చట్లు : నారాయణపేట జిల్లా మద్దూరు మండలం జాదవరావు పల్లి గ్రామ సమీపంలోని తాటి గుట్టపై చిరుత పులి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దూరు మండలంలోని జాదరావుపల్లి తాటిగట్టు గుట్ట సమీపంలోని చెరువులో నీరు తాగడానికి వచ్చిన సమయంలో ఏదైనా జంతువు దాడి చేసి ఉండవచ్చు అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు సంబంధించి స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు చిరుత మృతిపై విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం

- తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించింది
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీలో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడ్డగోలుగా కూలగొట్టి అధికారం వారికి ఎవరు ఇచ్చారన్నారు. పరిధిలో ఉన్న భూములు ప్రభుత్వ భూములు కాదు.. అవి రైతులవి అన్నారు. అప్పట్లో ఎందుకు

2లో

## జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాద కేసులు

- ఉగ్రవాదులతో పోరాడేందుకు 'స్పెషల్ 19' టీమ్

న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు : జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద కేసులు పెరుగుతున్నాయి. గత 78 రోజుల్లో లోయలో 11 దాడులు జరిగాయి. ఆ తర్వాత భద్రతా దళాలు మోహరించి ప్రతి కదలికపై నిఘా ఉంచాయి. దీని కారణంగా ఉగ్రవాదులకు ముప్పుగా మారనున్న ఉగ్రవాదాన్ని నియంత్రించేందుకు 'స్పెషల్ 19' బృం దాన్ని రంగంలోకి దించారు. జమ్మూలోని 8 తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో కౌంటర్ టెర్రర్ యూనిట్లను ఏర్పాటు చేశారు.ఒక్కో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిప్యూటీ ఎస్పీ) నేతృత్వంలోని ఈప్రత్యేకబృందాలు 8 జిల్లాల్లో వ్యూహాత్మకంగా మోహరించబడ్డాయి. ఉధంపూర్, కతువా,

2లో

## ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్



- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు శాసనమండలిలో అడుగుపెట్టారు. ఈ

మిగతా 2లో...

## దళిత మహిళకు బషీరాబాద్ ఎస్ఐ బెదిరింపులు

వికారాబాద్, తెలంగాణ ముచ్చట్లు :వికారాబాద్ జిల్లా పరిధిలోని బషీరాబాద్‌లో షాద్‌నగర్ తరహా ఉదంతం చోటు చేసుకుంది. విచారణ పేరుతో దళిత మహిళకు బషీరాబాద్ ఎస్ఐ రమేశ్ కుమార్ చిత్రహింసలు పెడుతున్నాడు. కుమారుడి ఆచూకీ చెప్పకపోతే తుపాకీతో కాల్చి చంపేస్తా అంటూ దళిత మహిళను ఎస్ఐ బెదిరింపులకు గురి చేస్తున్నాడు. ప్రేమించిన అమ్మాయితో కొడుకు వెళ్లిపోగా, అతని తల్లి కళావతిని మూడు నెలలుగా ఎస్ఐ రమేశ్ కుమార్ చిత్రహింసలు పెడుతున్నాడు. విచారణ పేరిట పోలీస్ స్టేషన్‌కు పిలిచి కాళ్లు, చేతులు వాచేలా ఎస్ఐ రమేశ్ కుమార్ లాఠీతో కొట్టారని దళిత మహిళ కళావతి ఆరోపించింది. ఈ క్రమంలో ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆందోళనకు దిగాయి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన

మిగతా 2లో

# సంపాదకీయం

## వయనాడ్ విలయానికి కారకులు ఎవరు?

ఆ బాధ్యత నా జీవితంలో మహా కఠినమైన పని. పశ్చిమ కనుమలపై మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసులను సమీక్షించేందుకు గత ప్రభుత్వం నియమించిన కె. కస్తూరి రంగన్ కమిటీలో ఒక సభ్యురాలుగా ఉండడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. పశ్చిమ కనుమలను విధ్వంసం నుంచి పరిరక్షించే చర్యల పట్ల ఎందుకు అంత తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందో మనం చర్చించాల్సిన అవసరమున్నది. ఇటీవల 400మందిని బలిగొన్న వయనాడ్ విపత్తు లాంటి ఉపద్రవాలను చవిచూస్తున్నా పశ్చిమ కనుమల ప్రాంతాల ప్రజలు తమ ప్రాంత పర్యావరణ వ్యవస్థలను కాపాడుకోవడంపై మెరుగైన అవగాహనతో కూడిన శ్రద్ధాసక్తులను ఎందుకు చూపించడం లేదనేది నన్ను బాగా కలవరపెడుతోంది. సరే, కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నేను ఎదుర్కొన్న సందిగ్ధావస్థ గురించి తొలుత వివరిస్తాను. కస్తూరి రంగన్ కమిటీ, పౌర సమాజం వాగ్వ్యవహారంలో చెప్పాలంటే, మాధవ్ గాడ్గిల్ కమిటీ కీలక సిఫారసులను అస్పష్టం చేసి బలహీనపరిచేందుకు ఏర్పాటు చేసిన కమిటీ. కమిటీ మొదటి సమావేశం జరగకముందే ఏదో తప్పు చేశామనే భావన మాకు కలిగింది. ఆరు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతాన్ని సున్నిత పర్యావరణ ప్రాంతం (ఎకొలాజికల్లీ సెన్సిటివ్ ఏరియా)గా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ నివేదిక స్పష్టంగా సిఫారసు చేసింది. అయితే ఈ సిఫారసు ఆ ఆరు రాష్ట్రాలలో ఏ ఒక్కదానికీ ఆమోదయోగ్యం కాలేదు. గాడ్గిల్ నివేదికను తిరస్కరించాయి. కనుక కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నా విధి నిర్వహణ చాలా జటిలమైనదని నాకు బాగా తెలుసు. పశ్చిమ కనుమలను శీఘ్రగతిన పరిరక్షించేందుకు దోహదం చేసే పరిష్కారాన్ని కనుగొనడం ఎలా? పశ్చిమ కనుమలలో 1,37,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (80 శాతం)ను సున్నిత పర్యావరణ ప్రాంతంగా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసు చేసింది. ఈ రక్షిత సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రతి ప్రాంతంలోను అనుమతించదగిన కార్యకలాపాల వివరాలను విపులంగా సమకూర్చింది. ఇదిగో ఈ సిఫారసే తోటల ప్రాంతాలు, వ్యవసాయ భూములు ప్రభుత్వ నియంత్రణకు లోనవుతాయేమోననే భయాలు, సంకోచాలను సృష్టించడానికి దారి తీసింది. అయితే ఆ సిఫారసు చేయడంలో మాధవ్ గాడ్గిల్ ఉద్దేశం అది కాదని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. గాడ్గిల్ నాకు బాగా తెలుసు. పర్యావరణ, ప్రజల జీవనోపాధుల రక్షణకు అంకితభావంతో కృషి చేసిన పర్యావరణవేత్త. సామాజిక సమూహాల హక్కులను సంరక్షించాలని ఆయన సదా వాదించేవారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు సంపూర్ణ భాగస్వాములు కావాలనేది ఆయన ఆకాంక్ష. గాడ్గిల్ నివేదికకు ఆయన ఆకాంక్షకు విరుద్ధమైన భాష్యాలు చెప్పడం చాలా విచారకరమైన విషయం. ఎందుకలా జరిగింది? పశ్చిమ కనుమల ప్రాంతాలలో విధ్వంసకరమైన 'అభివృద్ధి' కార్యకలాపాలకు కారకులు, రాజకీయ ప్రాబల్యమున్న శక్తిమంతమైన స్వార్థపరశక్తులే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆరు రాష్ట్రాల ప్రభుత్వాల ప్రతినిధులు, ఇతరులతో చర్చలు జరిపిన అనంతరం కస్తూరి రంగన్ కమిటీ తన సిఫారసులు రూపొందించింది. 2013లో పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 5వ సెక్షన్ కింద వాటిని జారీ చేశారు. నోటిఫై అయిన సిఫారసులు మాధవ్ గాడ్గిల్ కమిటీ నివేదికకు రెండు మార్పులు చేశాయి. మొదటిది– పశ్చిమ కనుమలలోని సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని 59,940 చదరపు కిలోమీటర్లకు కుదించింది. ఉపగ్రహాల ద్వారా తీసిన ఫోటోల ఆధారంగా పశ్చిమ కనుమలలో 60 శాతం తోటలు, వ్యవసాయ భూములు, మానవ ఆవాస ప్రదేశాలుగా ఉన్నాయని నిర్ధారించారు. వీటిని సాంస్కృతిక భూ దృశ్యం (కల్చరల్ ల్యాండ్ స్కేప్ - ప్రకృతి, మానవ చర్యలు రెండిటితో తీర్చిదిద్దబడిన ప్రాంతం)గా వర్గీకరించారు. సదరు భూములను ఉపయోగించుకుంటున్న తీరుతెన్నులను వెనక్కి అంటే పూర్వపు పరిస్థితికి మళ్లించలేము. కనుక మిగిలిన సహజ భూ దృశ్యం (నేచురల్ ల్యాండ్ స్కేప్)ను పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ సహజావరణంలో 20 శాతానికి పైగా పరిరక్షిత అడవులు, గ్రామాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం ఆ పరిరక్షిత గ్రామాల జాబితాను కూడా పేర్కొంది. పశ్చిమ కనుమలలో అనుమతిస్తున్న, అనుమంతించని కార్యకలాపాల సమగ్ర జాబితాను జారీ చేయకుండా విధ్వంసకర కార్యకలాపాలను చాలవరకు నిషేధించాలని కస్తూరి రంగన్ కమిటీ సిఫారసు చేసింది. దీని ప్రకారం ఇసుక తవ్వకాలతో సహా సకల మైనింగ్ కార్యకలాపాలు నిషిద్ధమయ్యాయి. అలాగే థర్మల్ విద్యుత్కేంద్రాలతో సహా సకల కాలుష్యకారక పరిశ్రమలు, భారీ స్థాయిలో భవన నిర్మాణ, ప్రాజెక్టులు, కొత్త టౌన్‌షిప్ ప్రాజెక్టులు మొదలైనవన్నీ నిషిద్ధమయ్యాయి. కస్తూరి రంగన్ కమిటీ సిఫారసులపై 2013లో జారీ అయిన నోటిఫికేషన్ ఇప్పటికీ అమలులో ఉన్నది. దానికింద పరిరక్షిత పశ్చిమ కనుమలలో నిషిద్ధ కార్యకలాపాలకు పర్యావరణ అనుమతులు ఇవ్వడం లేదు. అయితే ఈ విషయంలో ఒక కీలకమార్పు చోటుచేసుకున్నది. అది కేరళ రాష్ట్ర సంబంధితమైనది. కస్తూరి రంగన్ సిఫారసుల నోటిఫికేషన్‌పై కేరళ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. రక్షిత ప్రాంతాలలో మార్పులు చేయాలని కోరింది. కస్తూరి రంగన్ కమిటీ పేర్కొన్న నేచరల్ ల్యాండ్ స్కేప్‌లోని గ్రామాలను మొత్తంగా పరిరక్షిత ప్రదేశాలుగా వర్గీకరించకూడదని కేరళ ప్రభుత్వం వాదించింది. అందుకు బదులుగా గ్రామ సరిహద్దుల పరిధిలో ఒక ప్రాంతాన్ని పరిరక్షితమైనదిగా, మరొక ప్రాంతాన్ని పరిరక్షితం కానిదిగా పరిగణించాలని కేరళ సూచించింది. ఈ విధంగా కస్తూరి రంగన్ కమిటీ జాబితాలో ఉన్న గ్రామాలలో సున్నిత పర్యావరణ ప్రాంతం ఉంటుంది. ఆ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలను అనుమతించాలి.

## బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్య

పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్–యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్–యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచు కుంటారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయో జనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచు కుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయ వేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలు స్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13నెలలపాటు ఈపదవిలోఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.

## ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

మేరకు ఇద్దరితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సంద్భంగా వారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ సి.మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తర్వా త కోదండరామ్ మాట్లాడారు. తాను ఎమ్మెల్సీగా నియామకం కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పదవిని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడూ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని ప్రకటించారు. ఈ పదవి చాలామంది బలిదానాలు చేయడంతో వచ్చిందని, వాళ్లను ఎప్పటికీ మరవమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీరిద్దరిని గతంలోనే నామినేట్ చేయగా.. ఈ విషయంపై బీఆర్ఎస్ హైకోర్టుకు వెళ్లింది. నియామక గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ విషయంపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీగా నియామించాలంటూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేసిన సంగతి తెలిసిందే.

## రైల్వే అలైన్ మెంట్ మార్పు కోరుతూ ఎంపీ రఘురాం రెడ్డికి వినతి



**ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : కొత్తగా మంజూరైన డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే లేన్ అలైన్ మెంట్ మార్పునకు కృషి చేయాలని కోరుతూ.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి ఆయా మండలాల రైతుల తరఫున ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో ఈ రైల్వే లేన్ రానుందని.. విలువైన వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లుతోందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా అలైన్ మెంట్ మార్చాలని కోరారు. సమస్యను పూర్తిగా విన్న ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తప్పకుండా రైల్వే జీఎం, కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమం లో తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సాదిక్, పోట్ల యోగేందర్, ఉప్పల్ రావు, పుచ్చకాయల సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం

నిర్మాణాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఇక పై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దన్నారు. ORR లోపల ప్రాంతాల విలీనం అనేది ఏదో గీతలు గీసినట్లు ఉండకూడదు. అన్ని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ గ్రాఫ్ ఏమీ పడిపోలేదు. ఒక్కో సారి ఒక్కోలా ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు పై నాకు ఎలాంటి సమాచారం లేదు. పార్టీ చూసుకుంటుందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో గతంలో కేటీఆర్ మాట్లాడినట్టే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులు అనేది తప్పన్నారు. లోకల్ వారిని ప్రోత్సహించాలన్నారు.

## ఇస్రో బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు

ఇన్‌ఫ్రా–రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ–డీ3 ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రో బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## దళిత మహిళకు బషీరాబాద్ ఎస్ఐ బెదిరింపులు


లోహడ నరేష్ (17), కాశీంపూర్ గ్రామానికి చెందిన బాలిక (16) ప్రేమించుకొని 3 నెలల క్రితం ఇంట్లో నుండి వెళ్ళిపోయారు. అయితే బాలికను నరేష్ కిడ్నాప్ చేశాడని బాలిక కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నరేష్ తల్లిని బషీరాబాద్ స్టేషన్‌కు పిలిచి కొడుకు అడ్రస్ చెప్పాలని కాళ్లు, చేతులు వాచిపోయేలా లాఠీ దెబ్బలు కొట్టారు. నరేష్ దొరికే వరకు అతని తల్లి కళావతి రోజు పోలీస్ స్టేషన్‌కు రావాలని చెప్పడం, పోలీస్ స్టేషన్‌కు వచ్చాక ఆమెను కొట్టడం, బయట కూర్చోబెట్టడం చేస్తున్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాద కేసులు

రియాసి, దోడా, కిష్త్వార్, రాంబన్, రాజౌరి, టెయిల్స్‌తో సహా ఈ బృందాలను మోహరించారు. ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో తీవ్రవాద సంఘటనలు నమోదైన పిర్ పంజాల్, చీనాబ్ పర్వత శ్రేణులు వంటి అత్యంత సున్నితమైన ప్రదేశాలు ఉన్నాయి. ఈ కొత్త యూనిట్ల పరిధిలోకి వచ్చే నిర్దిష్ట ప్రాంతాలు: ఉధంపూర్ జిల్లా: లాటి, పంచారి, కథువా జిల్లా: మల్హార్, బని, రియాసీ జిల్లా: పౌని/రాన్సూ, మహోర్/చస్సానా, గులాబ్‌ఘర్, పసానా, దోడా జిల్లా: దేసా/కస్తిగర్, అసర్ కిష్త్వార్ జిల్లా: దచాన్, ద్రబ్షల్లా, రాంబన్ జిల్లా: రామ్సు, చంద్రకోట్/బటోటే, సంగల్దాన్/ధరంకుండ్, రాజౌరి జిల్లా: కలకోట్, పూంచ్ జిల్లా: బఫ్లియాజ్/బెహ్రాంగల్లా, మండి/లోరాన్ గుర్సాయి. ఈ బృందాలు ఇతర భద్రతా దళాలతో సమన్వయంతో పని చేస్తాయి. ప్రధానంగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి పనిచేస్తాయి. వారు తమ అధికార పరిధిలో సాధారణ నేరాలను కూడా డీల్ చేస్తారు. తాజా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి, ఆ ప్రాంత భద్రతను పరిష్కరించేందుకు ఈ బృందాలు ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న దుర్మార్గపు దాడుల కారణంగా.. ఆగస్టు 14 న, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో సమావేశాన్ని పిలిచి, ఈ దాడులను ఆపడానికి మార్గాలను చర్చించారు. ఇంతలో దోడాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. ఇందులో ఒక సైనికుడు వీరమరణం పొందాడు. అయితే, దేశాన్ని రక్షించేందుకు సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేస్తుంటే, వారు నిరంతరం ఉగ్రవాదుల దుష్ట ప్రయత్నాలను తిప్పికొడుతూ, పూర్తి ధైర్యంతో పోరాడుతున్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం

### -హాజరైన జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి



**ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : కూసుమంచి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన మండల ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్ర మం దిగ్విజయం గా జరిగినది . ఈ కార్యక్రమాల్లో మండలంలో ఇరిగే షన్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. వారికి రావలసిన యూనిఫాం మరియు ఇళ్ల ప్లాట్లు ఇప్పించుట గురించి తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోశాధికారి ఈశ్వర బహదూర్ మరియు పాలేరు ఇరిగేషన్ డివిజన్ బాధ్యులు గుండమల్ల రవీందర్, మండల బాధ్యులు మోరు అజయ్,ఉల్లోజు వెంకన్న,తెలగమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వివిధ అథ్లెటిక్స్ విభాగాలలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. యు/23 బాలుర విభాగంలో షార్ట్పుట్ డిస్కస్ త్రోళ్లలో ఏ అరుణ్ కుమార్ ప్రథమ స్థానం. యు/23 బాలికల విభాగంలో లాంగ్ జంప్ లో జి హారిక ప్రథమ స్థానం. పురుషుల విభాగంలో పరుగులో 1500 మీటర్స్ లో పి.వంశీకృష్ణ ప్రథమ స్థానంలొ నిలిచారు. విజేతలు రేపు 17 18 తేదీ లలో మెదక్ జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారాని అలాగే రాష్ట్రస్థాయిలో జరుగు పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మరియు వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని. అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ ఏ డాక్టర్ రాజశేఖర్ అసోసియేట్ ప్రొఫెసర్ పూర్ణిమ మిశ్రా ఫిజికల్ డైరెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

# రఘు రాముడి తీపి కానుక



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** "సారూ.. ఇవాళ నా బిడ్డ అన్నప్రాశన.. మీ దీవెనలు కావాలి.." అని ఓ ఆడపడుచు చెప్పగానే.. ఖమ్మం ఎంపీ మనసారా చిన్నారిని ఆశీర్వదించారు. అన్నం పాయసాన్ని ఆ పాపాయికి తినిపించి.. చల్లంగా ఉండాలంటూ దీవించారు. శుక్రవారం విస్తృత పర్యటనలో ఉన్న ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా కు చేరుకున్నప్పుడు ఈ మమకార దృశ్యం చోటుచేసుకుంది. ఎంపీ గారి ఈ తీపి కానుక.. తమకెప్పుడూ గుర్తుండిపోతుందని ఆ చిన్నారి తల్లిదండ్రులు భూక్య మంగ్య, నవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు.

# చదవవలసిన కోర్సులపై విద్యార్థులకు అవగాహన





ఒంగోలుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : 10వ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి, చదవవలసిన కోర్సులపై విద్యార్థు లకు అవగాహన కల్పించడంలో భాగంగా సమగ్ర శిక్ష, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా రూపొందించిన కెరీర్ చార్ట్ ను శుక్రవారం ఉదయం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కెరీర్ చార్ట్ ను ప్రతి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ప్రదర్శించడం జరుగుతుందని డిఈఓ, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి సుభద్ర, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ శ్రీ బి. లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ శ్రీ యం. మురళీ కృష్ణ, పాల్గొన్నారు.

# రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని వనపర్తి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కలిశారు. ఆయన నివాసంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతిష్టాత్మక యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో తన ముఖ్య అనుచరుడు, మరియు జిల్లా తరపున పాండు సాగర్ ను ప్రతిపాదించి యిక్కడకు వచ్చిన నాయకులు అందరికీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇబ్బంది పడుతున్న వేళ ఈరోజు శివసేనారెడ్డి ఎమ్మెల్యే గారితో ఫోన్లో మాట్లాడి పాండు సాగర్ కు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకుందామని చెప్పడంతో వారు కూడా రేపు వచ్చి మీటింగ్ పెట్టి నిర్దేశిస్తామని చెప్పడంతో అందరూ వర్షం వ్యక్తం చేస్తూ పాండు సాగర్ ను జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవాలని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిసి రమేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు విష్ణు, గుమ్మం రాజు, కౌన్సిలర్ మధు, కౌన్సిలర్ బ్రహ్మచారి, షఫీ, టీ. రాములు సింగో డైరెక్టర్ పెబ్బేరు, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు శ్రీహరి రాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, ఆవుల రమేష్, వాల్యా నాయక్, శివశంకర్ యాదవ్, శివ నాయక్, యూత్ కాంగ్రెస్ యాదయ్య, జయకర్ ,యాపర్ల రామ్ రెడ్డి, వనపర్తి మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఉమ్మల్ల రాములు, నందిమల్ల చంద్రమౌళి, రాఘవేందర్ గౌడ్ కంచిరావుపల్లి, ప్రకాష్ ముదిరాజ్, కొత్త కాపు శేఖర్ రెడ్డి, రొయ్యల రమేష్ ,రొయ్యల శివన్న, మరియు యూత్ కాంగ్రెస్ వివిధ శాఖల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శ

## - అండగా ఉంటామంటూ అభయం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులు హఠాన్మరణం చెందగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా%శీ% రెడ్డి శుక్రవారం బిల్లుపాడు గ్రామంలోని నివాసానికి వెళ్లారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణమూర్తి కుమారులు కిషోర్, రాములను ఓదార్చారు. అనంతరం ఎంపీ ఎన్నికల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి నివాసాలకు వెళ్లి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సూరయ్య బంజర తండాలో భూక్యా రాము, లంకా సాగర్ గ్రామంలో ధరంసోతు కిరణ్ కుమారుడు చనిపోగా.. వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆర్థిక సాయం అందజేసి..కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటామని.. అభయమిచ్చారు.

**జానీ మియా తల్లికి నివాళి**

క్రీసెంట్ ఫార్మా కంపెనీ యజమాని ఎస్కే. జానీమియా తల్లి రాబియా బీ అనారోగ్యంతో చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆమె కుమారులు జానీ మియా, అబ్దుల్ రెహమాన్ లను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులు పాప బత్తిని నగేష్ నివాసానికి వెళ్లి .. పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో.. కాంగ్రెస్ నాయకులు దీవెల కృష్ణయ్య, కొప్పుల చంద్రశేఖర్ రావు, కొమ్మినేని బాబు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కేశవరెడ్డి, నారాపోగు వెంకట్, జోసఫ్, మల్లికార్జున్, శ్రీను, రామ అప్పారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఎస్సై



సింగరాయకొండ, తెలంగాణ ముచ్చట్లు : సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కి ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఒంగోలు పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారి మరియు ప్రకాశం జిల్లా డైనమిక్ ఎస్పీ దామోదర్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు.




# రాష్ట్ర క్రీడ పాఠశాలకు శ్రావణ్ కుమార్ ఎంపిక

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** హైదరాబాద్ హకీంపేట క్రీడా పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలలో మక్తల్ సాయి జ్యోతి హై స్కూల్ విద్యార్థి శ్రావణ్ కుమార్ పాల్గొని ,అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశం పొందుటకు ఎంపికయ్యాడని పాఠశాల కరెస్పాండెంట్ వెంకటయ్య, చైర్మన్ నర్సిములు,పిఈటి రమేష్ కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. శ్రావణ్ కుమార్ ల తల్లిదండ్రులు రంజిత్ కుమార్ ,శ్రీలక్ష్మి ఊట్కూరు మండలము ఎడవల్లి గ్రామానికి చెందినవారు కాగా, కూలి పని చేస్తూ తమ కుమారుని చదివిస్తున్నారని,. ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశం దొరకడం వారు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, శ్రవణ్ కుమార్ కు 15 రోజులపాటు క్రీడా పాఠశాల కొరకు తొమ్మిది క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చిన పిఈటిరమేష్ కు,పాఠశాల యాజమాన్యానికి తండ్రి రంజిత్ కృతజ్ఞతలు తెలియ జేశారు.సాయి జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి ఆదిలాబాద్ క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకటయ్య, చైర్మన్ నరసింహులు, హెచ్ ఎమ్ గోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ రెడ్డి, పీ ఈ టీ రమేష్ కుమార్, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరి,మంజుల, మహేశ్వరి,సుజాత,సంగీత, మోనానాయక్, తిరుపతమ్మ,రమాదేవి, రవళి సంతోష్,శైలజ, జహంగీర్ , విద్యార్థులు శాలువాలతో అభినందించారు.

# ఆకలితో ఉన్న పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా "అన్నక్యాంటీన్లు

ఒంగోలుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : ఆకలితో ఉన్న పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా "అన్నక్యాంటీన్ల"ను తమ ప్రభుత్వం బి పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాల యాలు మరియు వాలంటీర్ల శాఖామాత్యులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సుమారు రూ.25 లక్షలతో ఆధునీకరించిన ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్లను శుక్రవారం అధికారికంగా ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్న క్రమంలో కర్నూలు రోడ్డులోని పవర్ఆఫీస్ సమీపంలో ఉన్న అన్నక్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఎస్.ఎన్. పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన ప్రారంభించారు. స్వయంగా వడ్డించడంతోపాటు ప్రజలతో కలిసి వారు భుజించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో బాధ పడకూడదన్న సంకల్పంతోనే తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు. మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ. నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో రేషన్ బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఆయన స్ఫూర్తితోనే అనంతరం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 8.8.8. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగించలేదని, ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం ఈ భవనాలను ఆధునీకరించి పునఃప్రారంభించిందన్నారు. రూ.5 లకే ఉదయం అల్పాహారం, రూ.5 లకే మధ్యాహ్న భోజనం. రూన్ లకే రాత్రి భోజనం మంచి నాణ్యతతో అందిస్తున్నామన్నారు. గతంలో పనిచేస్తున్న క్యాంటీన్లను ఈ నెలాఖరులోపు పునఃప్రారంభిస్తామన్నారు. గతంలో మంజూరై నిర్మాణ దశలో ఆగిపోయిన కాంటీన్లను ఈ సంవత్సరంలోనే పూర్తిచేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ నిర్వహించేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలోనూ అన్న క్యాంటీన్లను పెట్టే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు మాట్లాడుతూ నగరంలోని పేదలతోపాటు వివిధ పనుల నిమిత్తం పరిసర గ్రామాల నుంచి ఒంగోలుకు వచ్చే కూలీలకు ఉపయోగకరంగా ఉండేలా వీటిని నిర్వహిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వీటి నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు

## - కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితమై.. హరీష్ రావు తో తప్పుడు వ్యాఖ్యలు చేయిస్తున్నారు
## - కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎంతో చేశాం
## - ఈ ఐదేళ్లలో ఆదర్శంగా నిలుపుతాం





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలే కావస్తున్నా.. అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని..గతంలో బీఆర్ ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి.. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విమర్శించారు. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి ఆమె క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల రుణమాఫీ ని అమలు చేశామని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి.. తదితర ఆరు గ్యారెంటీల ద్వారా పేదలకు లబ్ధి కలిగిస్తున్నామని అన్నారు. రూ.వేలాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించి..ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

**హరీష్ కు లెక్కలు తెలియవేమో..**

సీతారామ ప్రాజెక్ట్ ను 90 శాతం తామే పూర్తి చేశామని హరీష్ రావు అంటున్నారని.. రూ.19 వేల కోట్ల వ్యయ ప్రణాళికలో ఆ ప్రభుత్వం కేవలం రూ.7వేల కోట్లే వెచ్చించిందని ఎంపీ రఘురామిరెడ్డి తెలిపారు. వారు 39 శాతమే కట్టించారనే కనీస జ్ఞానం లేకుండా పోయిందని, గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ కు లెక్కలు కూడా తెలియవా..? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారని, హరీష్ రావు ద్వారా తప్పుడు విమర్శలు చేయిస్తున్నారని తెలిపారు. రైతులందరి రుణాలు మాఫీ చేసిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు సిసలైన రైతు బంధువు, రైతు మిత్రుడు అని ఎంపీ కొనియాడారు.

**కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు రీ ఆర్గనైజేషన్ కింద నిధులు ఇవ్వాల్సి ఉండగా దానిని కేంద్రం విస్మరించింది అని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. నిర్మలా సీతారామన్ రీ ఆర్గనైజేషన్ స్కీం కింద వివిధ నిధులను ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే ప్రకటించి.. మనకు అన్యాయం చేశారని తెలిపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డిని.. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, ఉడతనేని అప్పారావు, చల్లగుళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వంద అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించాం

## రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి









**నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** ప్రతి పేదవానికి కూడు , గుడ్డ , నీడ అందించాలనే స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కు పునః ప్రతిష్ట చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వంద అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరం 48 వ డివిజన్లో పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్ వద్ద అన్న క్యాంటిన్ ను జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తో కలసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పునః ప్రారంభించారు. అనంతరం అక్కడే మంత్రి , జిల్లా కలెక్టర్ అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి మూడు పూటలా పట్టెడన్నం తో కడుపు నింపాలనే ఆలోచనతో అన్న క్యాంటిన్లను పునః ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లను ప్రారంభించామని, సెప్టెంబర్ 1 నాటికి మిగిలిన వాటిని పూర్తి చేసి మొత్తం 203 అన్న క్యాంటీన్ లను శాశ్వతంగా కొనసాగిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ ఎన్టీఆర్ ఆశయ సాధన ను పునః ప్రతిష్ట చేస్తూ ఎన్ డి ఎ ప్రభుత్వం కొలువుదీరిన మొదటి రోజు చేసిన ఐదు సంతకాలలో భాగంగా అన్న క్యాంటీన్ లను ప్రారంభించామన్నారు. నెల్లూరు నగరంలో 7 అన్న క్యాంటీన్లు, జిల్లాలోని మరో మూడింటితో కలిపి మొత్తం 10 అన్న క్యాంటీన్ కేంద్రాలు సహచర మంత్రులు, పార్లమెంటు సభ్యులు శాసన సభ్యుల చేతుల మీదుగా ప్రారంభమయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్న క్యాంటీన్లను పేద వర్గాలు, కార్మికులకు మూడు పూటలా కేవలం 15 రూపాయలకే కడుపు నింపేకార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హరే కృష్ణ చారిటబుల్ సంస్థ, అక్షయ పాత్ర తో కలసి మంచి రుచికరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామన్నారు. ప్రతిరోజు 300 నుండి 500 మందికి ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేసామన్నారు. వివిధ కేంద్రాల్లో కొన్ని రోజులపాటు రోజువారి ఆహారం తీసుకునే వారి సంఖ్యను పరిశీలించి, తదనుగుణంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో ఒకటైన అన్న క్యాంటీన్ లను జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. పేదలకు ఐదు రూపాయలకే అల్పాహారం , రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్లలోని ఆహారం శుచి శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వంటశాలల్లో తయారుచేయించే ఏర్పాట్లు చేశామన్నారు. రుచికి, శుచికి ప్రాధాన్యతనిస్తూ మంచి పౌష్టికాహారాన్ని పేదలకు అందిస్తామన్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రయ్య, అశేష ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లు





**నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు కూడా అన్నం లేకుండా పస్తులు ఉండకూడదని, వారి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శుక్రవారం ఉదయం నెల్లూరులోని చేపల మార్కెట్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకి స్వయంగా మంత్రి నారాయణ టిఫిన్ వడ్డించి...ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. నారాయణ సార్ చాలా బాగుంది సార్...అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మధ్యాహ్నం సీఎం నారా చంద్రబాబునాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారన్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లను మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు సీఎం ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు చెప్పారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వంలో 203 క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 183 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ. 5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మటన్, చేపలు, కూరగాయల మార్కెట్లకు అధికంగా నిరుపేదలు ఉదయమే వచ్చేస్తారన్న ఉద్దేశంతో...వారందరూ రూ. 5లకే కడుపు నిండా భోజనం తినాలనే టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తీసుకువచ్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని...ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని... అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మిగిలినవి సెప్టెంబర్ నెల ఆఖరిలోగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిన్ననే సీఎం చెప్పారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం కొందరు దాతలు ముందుకు వస్తున్నారన్నారు. అందులో శ్రీనివాసరావు అనే దాత...రూ. కోటి రూపాయలు ఇచ్చారన్నారు. అలాగే ముఖ్యమంత్రి సతీమణి కూడా కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నిన్న గుడివాడలో అన్న క్యాంటీన్ దగ్గర మరో రూ. 58 లక్షలు విరాళాలను దాతలు అందచేశారన్నారు. ఈ విధంగా కార్పస్ ఫండ్ డెవలప్ చేసి...అన్న క్యాంటీన్లను పర్మినెంట్గా ఉంచాలని సీఎం చెప్పారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏద్కెతే మెనూ ఉందో...ఇప్పుడు కూడా అదే మెనూను కంటీన్యూ చేస్తున్నామన్నారు. అదే ధరలు...ఏం పెంచడం లేదన్నారు. స్వచ్ఛంధ సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి అన్న క్యాంటీన్ల బాధ్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తూ రూ. 15కే పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం మూడు పూటలా అందిస్తున్నామన్నారు. మిగతా రూ. 75లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో సమష్టిగా పనిచేయాలి



**నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలోని ప్రతి ప్రభుత్వశాఖలో రాబోయే ఐదేళ్లలో 15శాతం వృద్ధిరేటు సాధించడానికి అధికారులందరూ ప్రత్యేక కార్యాచరణతో సమష్టిగా పనిచేయాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వికసిత్ ఆంధ్ర 2047 ప్లాన్ అమలుపై జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన వికసిత్ ఆంధ్రా 2047 సాధనే లక్ష్యంగా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు అనుబంధ రంగాలు, సేవారంగాల్లో వృద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు తయారుచేయాలన్నారు. 2024నాటికి పర్ కాపిటా ఇన్కం రూ.45వేలు చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. సామాజిక, భౌతిక మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం, ప్రైవేటు, పబ్లిక్, పార్టనర్షిప్ పి4-మోడల్ అమలుచేయాలన్నారు. ఫిజికల్ ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటులో పి-3 మోడలు అమలు చేయాలని సూచించారు. అభిలషణీయమైన జనాభా నియంత్రణ చేయాలన్నారు. విద్య, వైద్యం, భూమికొనుగోలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. విజన్ యాక్షన్ప్లాన్ తయారీలో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి రూపొందించాలని సూచించారు. భవిష్యత్లో అభివృద్ధి చెందడానికి వున్న అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని ఐదేళ్లలో లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా సెప్టెంబరు 10 నుంచి 14వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, 10 నుంచి 15వ తేదీ వరకు ప్రజలకు వికసిత్ ఆంధ్ర 2047 కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఐదేళ్ల పాటు అమలుచేయనున్న ప్రణాళికల తయారీలో ప్రభుత్వశాఖల విభాగాధిపతుల నుంచి ఫీల్డ్స్థాయి అధికారుల వరకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# అన్నా క్యాంటీన్లతో పేదల కళ్లల్లో ఆనందం

- ప్రజాప్రభుత్వం హయాంలో క్యాంటీన్ల పునరుద్ధరణ ఎంతో సంతోషాన్నిస్తోంది.
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు.
- నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన
- పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమమిది
- శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి
- పండగ వాతావరణంలో వేడుకగా అన్నా క్యాంటీన్ల ప్రారంభం





ఎన్టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం గౌరవ ముఖ్యమంత్రి గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించగా.. శుక్రవారం జిల్లాలో అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట కోనేరు బసవయ్య చౌదరి జెడ్‌పీహెచ్‌ఎస్, బుడమేరు జంక్షన్, గాంధీనగర్, వన్ టౌన్ గాంధీ పార్కు వద్ద అన్నా క్యాంటీన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజానా చౌదరి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 5కే అల్పాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా తదితరాలను ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా వడ్డించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గురువారం గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారని.. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 99 క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఎన్‌డీయే ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమానికి కృషిచేస్తోందని.. కేవలం 60 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. 2014-19లో అన్నా క్యాంటీన్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఆ తర్వాత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సొంత డబ్బుతో క్యాంటీన్లను నిర్వహించినట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

**ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు: కలెక్టర్ డా. జి.సృజన**

కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందని.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 క్యాంటీన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటుచేశామన్నారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు.

**ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో..: శాసనసభ్యులు గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల కడుపు నింపే కార్యక్రమం అన్నా క్యాంటీన్లు అని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. పూటకు రూ. 5 అంటే.. నెలకు రూ. 450తోనే పేదల ఆకలిని తీర్చే బృహత్తర కార్యక్రమమని.. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాట ప్రకారం శరవేగంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు రామమోహన్ పేర్కొన్నారు. ఈ రోజు ఇద్దరు చిన్నారులు తమ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ. 50 వేలు చొప్పున చెక్‌ల ద్వారా అన్నా క్యాంటీన్లకు విరాళాలు అందించారని.. ఇలాగే ఎంతోమంది దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు.

**కలకాలం కొనసాగాలి: శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేవలం రూ. 5కే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించిందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కలకాలం ఈ కార్యక్రమం కొనసాగాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓ స్ఫూర్తిగా ప్రజలు ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని శాసనసభ్యులు ఉమామహేశ్వరావు పేర్కొన్నారు.

**బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి: శాసనసభ్యులు సుజనా చౌదరి**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వహణ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం జరగడం చాలా ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారని.. ఇది ఓ గొప్ప స్ఫూర్తికి తార్కాణమని శాసనసభ్యులు సుజనా చౌదరి పేర్కొన్నారు.

**అవసరమైన మౌలిక వసతుల కల్పన: వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రారం 11 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని.. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్లు డా. ఎ.మహేష్, కేవీ సత్యవతి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.







## ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా అన్న కాంటీన్ ప్రారంభోత్సవం

కావలి, తెలంగాణ ముచ్చట్లు : కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదగా అన్నా క్యాంటీన్ ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి జనసేన నాయకులు జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, టౌన్ ప్రెసిడెంట్ సాయి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అలానే విచ్చేసిన ప్రజలు ఐదు రూపాయలకే అన్నం పెట్టడం చాలా గొప్పదని కార్మికులకు డ్రైవర్ల రైతులు మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉందని కూటమి ప్రభుత్వం రావడంతో ఐదు రూపాయలకే పేదల ఆకలి తీరుస్తుందని ఎంత సంతోషాన్ని మాటలతో చెప్పారు, అలానే కావలి లో చారిత్రాత్మక ఘట్టం ప్రారంభం అయినది.. బ్రాహ్మగారి కాలజ్ఞానం ప్రకారం కావలి కనకపట్టణం అనేది ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తోనే సాధ్యం అనడానికి పునాది పడింది..

## ఆపన్నులకు కృత్రిమ పరికరాల అమరిక ఓ ఉదాత్తమైన కార్యక్రమం

- భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
- చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్రస్ట్ కు శుభాభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి




నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆపన్నులకు కృత్రిమ పరకాలను అందించటం ఓ ఉదాత్తమైన కార్యక్రమమని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. స్వర్ణభారత్ ట్రస్ట్ -వెంకటాచలం, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ కృత్రిమ అవయవాల అమరిక శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వీల్ చైర్లు, వాకర్లు, క్రచెస్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ట్రస్టీ శ్రీ అట్లూరి అశోక్, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి కార్యదర్శి శ్రీ ఇంద్రకుమార్ జైన్, శ్రీ ప్రదీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న పెద్దల మాటలను ఉటంకించిన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, సంపదతో పాటు మన నైపుణ్యంలో కొంత భాగాన్ని కూడా సమాజం కోసం ప్రతి ఒక్కరూ కేటాయించాల్సిన అవసరం ఉందని, ఏదో ఒక రూపంలో సమాజసేవను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితోనే యువత సాధికారతతో పాటు, నవభారత నిర్మాణం త్వరితగతిన సాకారం అవుతుందన్న ఆయన, ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై నైపుణ్యాభివృద్ధి ఓ ప్రజాఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసర ఉందని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, చిన్నతనం నుంచి తనకు దీపమ్మ తెలుసని, ఇంత మంచి కార్యక్రమాలతో స్వర్ణభారత్ ట్రస్ట్ ని ఆదర్శంగా నిలుపుతున్న ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో కలెక్టర్ కార్యాలయం లో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్,ఐ.ఎ.ఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# “ప్రజాదర్బార్” సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్
## - అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో “ప్రజాదర్బార్” కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి





అనంతపురం, **తెలంగాణ ముచ్చట్లు** : ‘‘ప్రజాదర్బార్’’ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు “ప్రజాదర్బార్” కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన వెంటనే అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడారు. ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అత్యంత వేగంగా తుంగభద్ర డ్యామ్ గేట్ పునరుద్ధరించే ప్రక్రియ

## - గేట్ ఏర్పాటుకు సంబంధించి అడ్డంకిగా పైనున్న ఉన్న 30 టన్నుల కౌంటర్ వైట్ తొలగింపు - గంట గంటకు డ్యామ్ వద్ద ఏం జరుగుతోందనేది అధికారుల బృందంతో పర్యవేక్షణ చేస్తున్నాం - ఈరోజు సాయంత్రంలోపు తొలిగేటును దించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం - రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదు.. తమ ప్రభుత్వం, తాము రైతుల కోసం పని చేస్తున్నాం - రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



**అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు** : అత్యంత వేగంగా తుంగభద్ర డ్యామ్ గేట్ పునరుద్ధరించే ప్రక్రియ చెప్పడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో తుంగభద్ర డ్యామ్ లో గేట్ పునరుద్ధరించే ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యామ్ లో గేట్ నెంబర్ 19 వరదలో కొట్టుకొనిపోగా దానిని పునరుద్ధరించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గంట గంటకు డ్యామ్ వద్ద ఏం జరుగుతోంది అనేది అధికారుల బృందంతో పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గేట్ ఏర్పాటుకు సంబంధించి అడ్డంకిగా పైనున్న ఉన్న 30 టన్నుల కౌంటర్ వైట్ ని శుక్రవారం కిందికి దించడం జరిగిందని, అతి జాగ్రత్తగా, సురక్షితంగా దానిని కిందకి తేవడం జరిగిందన్నారు. ఇది మొదటి విజయంగా మనం భావించవచ్చున్నారు. 30 టన్నుల బరువు ఎక్కడ పడుతుందో అనే ఆందోళన అధికారులందరిలో ఉండిందని, అది కింద పడితే డ్యామ్ కు చీలికలు ప్రమాదం జరిగే పరిస్థితులు ఉండేవని, దానిని 90 టన్నుల క్రైన్లు రెండు పెట్టుకుని 30 టన్నుల బరువుని సురక్షితంగా కిందకు దించడం జరిగిందన్నారు. మిగిలిన స్ట్రక్చర్ తొలగింపు మొదలుపెట్టడం జరిగిందన్నారు. గేట్లు దించడానికి పైనున్న స్ట్రక్చర్ ఏదైతే ఉందో హాయిస్ట్ అనే దానిని కట్ చేసి ఈరోజు సాయంత్రంలోపు దానిని ఓపెన్ చేయడం జరుగుతుందని, దాని తర్వాత సాధ్యమైనంత మేరకు ఈరోజు సాయంత్రంలోపు తొలిగేటను దించేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగిందని, ఈ కార్యక్రమం సజావుగా జరుగుతుందని భావిస్తున్నామన్నారు. మొదటి గేటు దించడం విజయవంతం అయితే రెండు, మూడు గేట్లు కూడా దించడం సులభతరం అవుతుందని నమ్మకంతో ఉన్నామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, ప్రభుత్వం, తామంతా రైతుల కోసం పని చేస్తున్నామని పేర్కొన్నారు.

# అన్నార్తుల ఆకలి నింపడమే అన్న క్యాంటీన్ల ఏర్పాటు లక్ష్యం

## - రాష్ట్ర గృహ నిర్మాణ.సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
## - అన్న క్యాంటిన్ లో అల్పాహారాన్ని ప్రజలకు వడ్డించి, వారితో కలిసి భుజించిన మంత్రి పార్థసారథి



**ఏలూరు/నూజివీడు, తెలంగాణ ముచ్చట్లు** : అన్నార్తుల ఆకలి నింపడమే ‘అన్న క్యాంటీన్ల’ ఏర్పాటు లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు పట్టణంలోని రామాయమ్మారావు పేటలో ‘అన్న క్యాంటిన్ ‘ ను మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు దగ్గరుండి అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కార్మికులు, ప్రజలు ఎన్నో పనులమీద పట్టణాలకు వస్తుంటారని, అల్పాహారం, భోజనానికి వందల రూపాయలు ఖర్చు అవుతుంటాయన్నారు. అలాంటి పేదలకు 5 రూపాయలకే కడుపునిండా భోజనం అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ప్రజలను సంతోషపరిచేలా వారి ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడం కూటమి ప్రభుత్వం బాధ్యతన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధితోపాటు అన్ని రంగాలను అభివృద్ధి బాట పట్టించి, యువతకు, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చిన హామీలలో ప్రధానమైన 5 హామీలకు సంతకాలు చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి ప్రతీ నెలా ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే వారి ఇంటివద్దే అందిస్తున్నామన్నారు. వృద్ధులు, వితంతువులకు 3 వేల నుండి 4వేల రూపాయలకు పెంచడంతోపాటు 3 నెలల బకాయిలతో కలిపి 7 వేల రూపాయలను ఒకేసారి చెల్లించామన్నారు. దివ్యంగులకు 3 వేల నుండి 6 రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు పెన్షన్ పెంచామన్నారు. 16 వేల 700 పోస్టులతో మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. పారిశ్రామికరంగంలో నైపుణ్యం కలిగిన వారికి డిమాండ్ ఉందని, అందుకే యువతకు అభిరుచి కలిగిన రంగంలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటిన్లను ఆగష్టు,15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంబిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల నిధులను వారి అనుమతి లేకుండా, వారికి తెలియకుండా పూర్తిగా మళ్లించిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం, రాష్ట్రానికి చేసిన నష్టాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కూటమి నేతలకు ఉందన్నారు. అన్ని రంగాలలో నష్టపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి పార్థసారథి చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్లో అల్పాహారాన్ని మంత్రి ప్రజలతో కలిసి రుచి చూసి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డిఈ లక్ష్మి నారాయణ, వార్డ్ కౌన్సిలర్ చెరుకూరి దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి ఒలింప్యాడ్ స్కూల్లో ఘనంగా 78 స్వతంత్ర వేడుకలు

**నెల్లూరుతెలంగాణ ముచ్చట్లు** : నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణం కోవూరు రోడ్ లోని గాయత్రి ఒలం ప్యాడ్ స్కూల్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సి హెచ్ రామకృష్ణ జెండా ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో కొంత మంది విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఉపాధాయులు విద్యార్థులు ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. కరస్పాండెంట్ రామకృష్ణ, బర్త్వాజ్ ఇరువురు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత గురించి చక్కని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నీలుకుమారి, ప్రథమ ఉపాధ్యాయుడు రేవంత్ కుమార్,పాఠశాల సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.



# శ్రీశైల దేవస్థానం తరపున వైభవంగా ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు

## - ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
## - సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న 1500 మందికిపైగా మహిళలు
## - వ్రతములో పాల్గొనవారందరికీ మొట్టమొదటిసారిగా చీర, రవికవస్త్రం, తులసి మొక్క అందజేత

**శ్రీశైలం,తెలంగాణ ముచ్చట్లు** : వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం శ్రావణ రెండవ శుక్రవారమైన ఈ రోజు (16.08.2024) ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారితో పాటు స్థానికంగా దేవస్థాన కార్యాలయంలో నమోదు చేసుకున్న మొత్తం 1500 మందికి పైగా భక్తులు ఈ సామూహిక వ్రతాలలో పాల్గొన్నారు. స్థానికులతో పాటు పలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు.కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, కంకణాలు,తులసిమొక్క, శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి. వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామి అమ్మవార్లదర్శనం కల్పించబడింది.దర్శనానంతరం దేవస్థానం అన్న పూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలుఏర్పాటు చేయ బడ్డాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ డి.పెద్దిరాజు దంపతులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రవణమ్మ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అధ్యాపక ఎమ్. పూర్ణానందం, పలువురు అర్చకస్వాములు, వేదపండితులు, పలు విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో జిల్లా అభివృద్ధికి తోడ్పడండి

## - పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే ప్రణాళికలు సిద్ధం చేయండి - ప్రతి ఏడాది 15% గ్రోత్ రేటుతో 5 సంవత్సరాల కార్యాచరణ నివేదికలు ఇవ్వండి






నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో ఉండే స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ప్రతి కుటుంబానికి కనీసం 25 వేల రూపాయల కనీస ఆదాయం వచ్చేలా ఐదు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్లో వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ 2047 ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఐదు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా, మండల కేంద్రాలలో స్థానికంగా లభ్యమయ్యే దేశీయ ఉత్పత్తులు, వనరులను వినియోగించుకుంటూ ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ పెరిగేలా కార్యాచరణ రూపొందించి ఈనెల 23 వ తేదీలోగా సంక్షిప్త నివేదికలను ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి సూచికల్లో జిల్లా దిగువ నుండి 5 వ స్థానంలో ఉందని... ఎగువ స్థానంలో ఉన్న ఐదు జిల్లాలను పోల్చుకుంటూ ఏ విధంగా అమలు చేస్తే ఆదాయం వస్తుందో అన్వేషించి నివేదికలు తయారు చేయాలన్నారు.

ప్రతి డిపార్ట్మెంట్ మనం ఏ ప్లేస్ లో ఉన్నామో సరిచూసుకొని ఏ విధమైన డాక్యుమెంట్ సమర్పిస్తే గ్రోత్ రేట్ పెరగగలదో ఆ మేరకు విస్తృత ఆలోచనలతో నివేదికలు తయారు చేయాలన్నారు. పేదరిక నిర్మూలన దిశగానే ఐదు సంవత్సరాల విజన్ డాక్యుమెంటును నివేదికలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని ఈ మేరకు అన్ని శాఖలు అమలు చేస్తున్న అంశాలలో కొత్త ఆవిష్కరణలు రూపొందించి ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వనరులతో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా యూనిట్ల నెలకొల్పనకు కృషి చేయాలన్నారు. హార్టికల్చర్ హబ్, టూరిజం హబ్, ఇండస్ట్రియల్ హబ్, 70 వేల హెక్టార్లలో మోనో క్రాప్ అభివృద్ధి చేస్తామనే సంకల్పాలను బలపరుస్తూ మొక్కుబడి రీతిలో కాకుండా అంకితభావంతో పనులు చేయాలన్నారు. జిల్లాలో 158 మందికి మైనింగ్ లీజులకు ఇస్తే పనులు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటని మైనింగ్ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో రకరకాల గ్రానైట్ ఉందని ప్రమోట్ చేయడంలో ఎందుకు వెనుకబడి ఉన్నామన్నారు. మైనింగ్ శాఖ ద్వారా 315 కోట్లు వచ్చే ఆదాయాన్ని 500 కోట్ల వరకు తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. మాతృ శిశు మరణాలు తగ్గించడం, రక్తహీనతను అధిగమించడం, దీర్ఘకాలిక రోగాలు తగ్గించే విధంగా దూర దృష్టితో ప్రణాళిక సిద్ధం చేయాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్వో ప్లాంట్లను తగ్గించి శుద్ధ జలం అన్ని గ్రామాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. అటవీ సంపదను పరిరక్షించుకొనేలా ఏకో టూరిజంను అభివృద్ధి చేసేలా నివేదికలు ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టళ్లను మెరుగుపరచడంతోపాటు చేతివృత్తుల పనిముట్లకు ప్రాధాన్యత ఇస్తూ వారి జీవన ప్రమాణాలు పెరిగేలా నివేదిక తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాగునీటి కాలువల కింద కవరేజ్ కానీ ప్రాంతాలను గుర్తించి ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ఆ మేరకు నివేదికలు తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సిపిఓ వేణుగోపాల్, మైనింగ్ శాఖ ఏడి రామచంద్ర, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డిలు ఐదు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక పై శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఇళ్లు, కట్టడాల నిర్మాణాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కూల్చేస్తాం

- అక్రమ కట్టడాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- గతంలో నిర్మించిన అక్రమ కట్టడాలపై కూడా త్వరలోనే నిర్ణయం
- త్వరలోనే నెల్లూరులో వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్ ఏర్పాటు
- సులభతరంగా జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్ష

నెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఇప్పటినుంచి ఇళ్ల, కట్టడాల నిర్మాణాల్లో నిబంధనలు అతిక్రమిస్తే అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సూర్యతేజ, సిటీప్లానర్ దేవీకుమారి, హెల్త్ ఆఫీసర్ చైతన్యతో కలిసి శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా మంత్రికి వివరించారు. పారిశుధ్య విభాగంలోని అధికారులు, సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అన్నీ మున్సిపాలిటీలలో నిర్మిస్తున్న కట్టడాల్లో నిబంధనలు అతిక్రమిస్తే పగలగొట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి నుంచి కడుతున్న కట్టడాల యజమానులకు ఈ విషయాన్ని తెలియజేయాలని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలకు సూచించారు. అలాగే గతంలో నిర్మించిన అక్రమ కట్టడాలపై కూడా ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో పది రాష్ట్రాలకి తమ టౌన్ ప్లానింగ్ వారిని పంపించామని, వాళ్ల బిల్డింగ్ అప్రూవల్స్ ఎలా ఉన్నాయ్...? రూల్స్ ఎలా ఉన్నాయ్...? లేఅవుట్ రూల్స్ ఎలా ఉన్నాయ్ అని స్టడీ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోపల వారు తనకు ఆ నివేదికలను అందచేస్తారన్నారు. ప్రజలకి సులువైన సేవలు అందించేందుకు భారతదేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ఆన్లైన్ సిస్టమ్



తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఆ తరువాతే అనేక రాష్ట్రాలు చేశాయన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఫైర్, హెల్త్ డిపార్ట్మెంట్ల డేటాను మున్సిపల్ డిపార్ట్మెంట్ డేటాతో ఇంటర్లింకింగ్ చేసి మున్సిపాలిటీలలో ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 2019కి ముందు... ఎల్ఆర్ ఎస్, వీఆర్ ఎస్ లు ఇచ్చామని, అయితే 319 ఎల్ఆర్ ఎస్ పెండిరగ్లో ఉన్నాయని, 137 వీఎస్ఆర్ లో పెండిరగ్లో ఉన్నాయన్నారు. వీటిపై కూడా అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే కుక్కలకి వ్యాక్సినేషన్ చేస్తున్నారని...అన్నింటికి చేయడానికి సుమారు సంవత్సరం పడుతుందని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వీటిని వీల్కెనంత త్వరగా పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించామన్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో పశువులు రోడ్లపై ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు.

# పర్యావరణ సమతుల్యత తోనే దేశ భవిష్యత్

## - ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి



ఒంగోలు,తెలంగాణ ముచ్చట్లు : పర్యావరణ సమతుల్యత తోనే దేశ భవిష్యత్ ముడిపడి ఉందని, అందుకోసం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు సైతం విరివిగా పాల్గొని దేశ భవిష్యత్ ను కాపాడాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శుక్రవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లోని ఆయన ఛాంబర్ లో ప్రొఫెసర్ మూర్తి మాట్లాడారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి ఎన్.ఎస్.ఎస్.తరుపున ప్రస్తుతం 59 యూనిట్లు మంజూరు కాగా, అందుకు సంభంధించిన పత్రాలను ప్రొఫెసర్ మూర్తి ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ కు అందజేశారు. పర్యావరణ కాలుష్యమును నివారించి సమతుల్యతను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన డాక్టర్ హర్షకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఎన్.ఎస్.ఎస్. యూనిట్లను నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి బదిలీ చేస్తూ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్.అధికారి కే.చంద్రమౌళి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తొలి విడతలో మొత్తం 59 యూనిట్లు మంజూరు అయ్యాయని ఆయన చెప్పారు. రెండో విడతలో మరో 50 యూనిట్లు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. ఎన్.ఎస్.ఎస్.ద్వారా సామాజిక చైతన్యం, గ్రామీణ అభివృద్ధి, మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, నిరక్షరాస్యత నిర్మూలన, వృద్ధుల సంక్షేమం స్వచ్ఛ భారత్, విద్యా విజ్ఞానాన్ని అందించడంలో అట్టడుగు వర్గాల ప్రజలతో మమేకమై వారిలో చైతన్యాన్ని నింపడం,వర్షపు నీటిని వడిసి పట్టి, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే విధంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ తెలిపారు.

# డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : అనంతపురం జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్కోఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ పక్కాగా చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా ప్రతి పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలని, డ్రగ్స్ వాడడం వల్ల కలిగే వ్యతిరేక ప్రయోజనాలు ఏంటి అనేదానిపై తెలియజేయాలన్నారు. జిల్లాలో అన్ని మెడికల్ షాపుల్లోనూ సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, 1,220 మెడికల్ షాపులు ఉండగా, 270 మెడికల్ షాపుల్లో సీసీటీవీ కెమెరాలు లేవని, అన్నిటినీ తనిఖీ చేయాలని, అన్నిచోట్ల కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్, బీసీ, ఎస్సి, ఎస్టీ హాస్టల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో డి-అడిక్షన్ వార్డులో అంకితభావంతో పనిచేసే సిబ్బందిని నియమించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బస్సుల్లో ఎక్కడైనా డ్రగ్స్ అక్రమంగా సరఫరా చేస్తున్నారా అనే దానిపై తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, లాంటివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. వాటిని ఉపయోగించకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గ్రామాల వారిగా వాహనం ఏర్పాటు చేసి వాటి వల్ల కలిగే దుష్పరిమాణాలపై వీడియోలను ప్రదర్శించాలన్నారు. అన్ని పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ నో డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ-ామకృష్ణ, ఆర్డీవోలు వసంత బాబు, వి.శ్రీనివాసులు రెడ్డి, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈ బి.దేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓహొరామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, డివీఈఓ వెంకటరమణ నాయక్, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ శేషాద్రి, డీఎస్పీ ప్రతాప్, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జిల్లా సిరికల్చర్ అధికారి ఆంజనేయులు, కలెక్టరేట్ ఏవో మారుతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలు

ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : ఉపాధి హామీ పథకం కింద క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండేందుకు తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని అందు కనుగుణంగా సంబంధిత శాఖలనుసమన్వయం చేసుకొని క్షేత్ర స్థాయి వరకు పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, ఎం.పి.డి.ఓ లతోజిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా సమావేశమై శాఖల వారిగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, అందులో భాగంగా నిర్దేశించిన సిఆర్డి యాక్షన్ ప్లాన్, 100 రోజులు జిల్లా స్థాయి ప్రణాళిక, 365 రోజుల జిల్లా స్థాయి ప్రణాళిక, లేబర్ బడ్జెట్ లక్ష్య సాధన, గ్రామ స్థాయిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కొత్త పనులను గుర్తించడం, హార్టికల్చర్ ప్లాంటేషన్ మరియు కమ్యూనిటి ప్లాంటేషన్ , హౌసింగ్ 90 రోజులు, ఉపాధి హామీ పథకం కింద 3 సంవత్సరాల ప్లాంటేషన్ నిర్వహణ ను క్లోజ్ చేయడం, ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం ప్రక్రియ, క్యాటిల్ షేడ్స్, వాటర్ షేడ్స్ నిర్మాణాలు తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో భాగంగా ఫిట్టింగ్, మొక్కలు నాటే పనులపై మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకిందపాదికూలీలమొబిలైజేషన్,ఆదేశించారు.

# సినిమా న్యూస్




# సినిమా షూటింగ్ ల్లో నయనతార!



లేడీ సూపర్ స్టార్ కొత్త ప్రాజెక్ట్ లకు కమిట్ అవుతోన్న జోరు గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ సెట్స్ లో ఉన్న లైనప్ తో సంబంధం లేకుండా అమ్మడు సంతకాలు చేస్తోంది. లేడీ ఓరియేంటెడ్ అంటూ వచ్చిన ఏ కథని విడిచి పెట్టడం లేదు. శ్రద్దగా వింటుంది. నచ్చితే ఒకే చెబుతుంది. నచ్చకపోతే మార్పులు కోరుతుంది. అంతేగానీ ప్రాజెక్ట్ మాత్రం చేజారనివ్వడం లేదు. బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటాలి...తానో బ్రాండ్ అని ప్రూవ్ చేయాలి అన్న కోణంలో అమ్మడు వద్దకు వచ్చిన ఏ కథని వదలడం లేదు. ఇదంతా ఒక వెర్షన్ అయితే ప్రస్తుతం ఆన్ సెట్స్ లో ఎన్ని సినిమాలు న్నాయో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఆరు కాదు..ఏడు కాదు..ఎనిమిది కాదు..ఏకంగా 11 సినిమా షూటింగ్ ల్లో ఏకకాలం పాల్గొంటుంది. తమిళ్, మలయాళం, కన్నడ భాషలు కలిపితే ఇంత లెక్క తేలింది. టెస్ట్ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి చేసింది. మన్నాగట్టై సిన్స్ 1960 డియర్ స్టుండెట్స్, మమ్ముట్టి జీవీఎమ్ ఫిల్మ్, తని ఒరువన్-2-, ఎన్టీ 81 గుడ్ బ్యాడ్ అగ్లీవిష్ణు యదువన్ సినిమా, టాక్సిక్, మోకుత్తై అమ్మాన్ -2, సర్జన్ కె.ఎమ్ ఫిల్మ్, మహారాణి చిత్రాలు చేస్తోంది. ఇవన్నీ కూడా ఆన్ సెట్స్ లో ఉన్నాయి. వాటికి కేటాయించిన కాల్షీట్ల ప్రకారం షూటింగ్ లకు హాజరవుతుంది. టెస్ట్ ని తీసేస్తే 11 సినిమాలు సెట్స్ లో కనిపిస్తున్నాయి. అంటే నయనతార ఎంత కమిట్ మెంట్ తో పనిచేస్తుందో ఇక్కడే అర్దమ వుతుంది. ఇవిగాక దొరికిన ఖాళీ సమయాన్ని కొత్త కథలు వినడానికి కేటాయిస్తుంది. అలా లాక్ చేసిన సినిమాలు కూడా మూడు నాలుగు ఉన్నాయి. అవన్నీ కూడా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలే. తాజాగా మహారాజా దర్శకుడు నిథిలన్ స్వామినాథన్ వినిపించిన స్టోరీని సైతం లాక్ చేసిందని సమాచారం. ప్రస్తుతం ఇన్ని సినిమాలు చేస్తోన్న ఏకైక హీరోయిన్ నయనతార మాత్రమే. దేశంలో ఇంకే హీరోయిన్ ఇన్ని సినిమాలతో ఇంత బిజీగా లేదు.

# నటాషాకు పాండ్యా ఫ్యాన్స్ క్షమాపణలు




ప్రేమించి పెళ్లాడిన భార్య నుంచి హార్ధిక్ పాండ్యా విడిపోతున్నట్టు ప్రకటించగానే అభిమానులు షాక్ తిన్నారు. ఈ అందమైన జంట బ్రేకప్ అవ్వాల్సినంత తీవ్ర సమస్య ఏం వచ్చింది? అంటూ ఆరాలు తీసారు. కలతలు ఉన్నా విడిపోయేంత పెద్ద గొడవలా? అన్నది ఎవరికీ అర్థం కాలేదు. ఆవేశంలో అలాంటి నిర్ణయం తీసుకున్నారని కూడా కొందరు భావించారు.ప్రేమించి పెళ్లాడిన భార్య నుంచి హార్థిక్ పాండ్యా విడిపోతున్నట్టు ప్రకటించగానే అభిమానులు షాక్ తిన్నారు. ఈ అందమైన జంట బ్రేకప్ అవ్వాల్సినంత తీవ్ర సమస్య ఏం వచ్చింది? అంటూ ఆరాలు తీసారు. కలతలు ఉన్నా విడిపోయేంత పెద్ద గొడవలా? అన్నది ఎవరికీ అర్థం కాలేదు. ఆవేశంలో అలాంటి నిర్ణయం తీసుకున్నారని కూడా కొందరు భావించారు. కారణం ఏదైనా కానీ, గత జూలైలో నటాసా స్టాంకోవిక్- హార్దిక్ పాండ్యా విడిపోతున్నట్లు ప్రకటించినప్పుడు నెటిజనుల్లో ఒక వర్గం నటాషాను నిందించింది. ఆమె క్రికెటర్ పాండ్యా జీవితాన్ని నాశనం చేసిందని ఆరోపించారు. నటాషా సోషల్ మీడియాలో ప్రతికూలతను ఎదుర్కొంది. క్రూరంగా ట్రోలింగుకి గురైంది. కానీ ఇంతలోనే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. బ్రిటీష్ గాయని జాస్మిన్ వాలియాతో హార్దిక్ డేటింగ్ పుకార్లు ముఖ్యాంశాలుగా మారిన కొన్ని గంటల తర్వాత పెద్ద సంఖ్యలో పాండ్యా అభిమానులు, ఇతర నెటిజన్లు నటాషాకు క్షమాపణలు చెప్పారు. క్షమించండి నటాషా.. పూర్తి కథ తెలియకుండా మేము మిమ్మల్ని నిందించాము. మీరు మంచి అర్హులు.. అని ఒక నెటిజన్ రాసారు. హార్దిక్ ప్రసిద్ధ క్రికెటర్, సంపన్నుడు అయినందున నటాషా నిందకు అర్హుడు కాదని భావించలేం! అని మరొకరు జోడించారు. ఏ స్త్రీ సంబంధంలో ఎలాంటి నొప్పిని కోరుకోదు. హార్దిక్ గొప్ప క్రికెట్ ఆటగాడు కావచ్చు.. కానీ అది అతడిని మంచి భర్తగా మార్చదు! అని మరొకరు రాసారు. ఆమెను దుర్భాషలాడే వారు, ఆమె అతడిని ఎందుకు విడిచిపెట్టిందో ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ఎప్పుడూ ఒక వైపు కథ వినకండి... హార్దిక్ జాస్మిన్ వాలియాతో డేటింగ్ చేస్తున్నాడు! అని మరొక వ్యక్తి రాశాడు.నటాషా అభిమాని ఒకరు తనకు మద్దతుగా ఒక పెద్ద నోట్ రాసారు. %--%భార్య నెటిజనుల ట్రోలింగుతో ఇబ్బంది పడింది. ప్రస్తుతానికి తన కొడుకును రక్షించుకుంటుంది. ఇంతలోనే మాజీ భర్త తన కొత్త భాగస్వామితో కలిసి విహారయాత్రను ఆస్వాధిస్తున్నాడు.. విడిపోవడానికి కారణాలు బలంగా ఉన్నాయి. ఎవరైనా ఇతరుల భావాలు, శ్రేయస్సు గురించి జాగ్రత్త వహించడం కూడా చాలా ముఖ్యమైనది.. అని రాసారు. హార్దిక్ - జాస్మిన్ డేటింగ్ జీవితానికి సంబంధించి ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. ఆ ఇద్దరూ ఒకే పూల్ వద్ద నిలుచున్న వేర్వేరు ఫోటోలను షేర్ చేసారు. నేపథ్యంలో గ్రీక్ ల్యాండ్‌స్కేప్ ఉంది. ఒకే చోటి నుంచి ఆ ఇద్దరి ఫోటోలు బయటకు రావడంతో అన్ని సందేహాలకు జవాబు దొరికినట్టయింది. మే 2020లో పెళ్లి చేసుకున్న నటాసా స్టాంకోవిక్ - హార్దిక్ పాండ్యా ఫిబ్రవరి 2023లో హిందూ, క్రిస్టియన్ ఆచారాల ప్రకారం తమ వివాహ ప్రమాణాలను పునరుద్ధరించుకున్నారు. జూలై 2024లో బ్రేకప్ ని ధృవీకరించారు. వారు తమ కుమరుడికి సహ తల్లిదండ్రులుగా ఉన్నారు.

# గ్లోబల్ స్టార్ చరణ్‌పై ఫ్రెంచ్ నటుడి ప్రశంసలు



ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కించిన ఆర్.ఆర్.ఆర్ లో సీతా రామరాజు పాత్రలో అద్భుతంగా నటించాడు రామ్ చరణ్. అతడి పాత్ర ఆద్యంతం భారీ యాక్షన్, ఎమోషన్స్ తో రక్తి కట్టిస్తుంది. బ్రిటీషర్ల తరపున భారతీయ ఉద్యమకారులపైనే దాడికి దిగే సిన్సియర్ పోలీస్ అధికారిగా చరణ్ నటన హావభావాలను ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. చరణ్ నటనకు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ఆర్.ఆర్.ఆర్ మూవీని వీక్షించాక బ్రిటీష్ రాణులు సైతం చరణ్ ని విపరీతంగా మెచ్చుకున్నారు. టాప్ మోడల్స్, నటీమణులు అతడి నటనకు, ఛామింగ్ లుక్ కి ఫిదా అయిపోయారు. ఆర్.ఆర్.ఆర్ చిత్రంలోని నాటు నాటు ఒరిజినల్ మ్యూజిక్ కేటగిరీలో ఆస్కార్ గెలుచుకోవడం ఒక సంచలనం. హాలీవుడ్ క్రిటిక్స్ ఛాయిస్ పురస్కారాలు, గోల్డెన్ గ్లోబ్ పురస్కారాలు దక్కడంతో ఆర్.ఆర్.ఆర్ మూవీపై ప్రపంచం నలుమూలల కళాకారుల దృష్టి పడింది. రామ్ చరణ్ నటనను పాపులర్ హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంతటి వాడే కొనియాడారు. పలువురు హాలీవుడ్ స్టార్లు చరణ్ నటనను ప్రత్యేకించి కీర్తించారు. చరణ్, ఎన్టీఆర్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారని ప్రశంసలు దక్కించుకున్నారు. ఇక ఫ్రెంచ్ నటుడు లుకాస్ బ్రావో ఇప్పుడు రామ్ చరణ్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్ ఫెంటాస్టిక్ గా నటించాడు! అని, ఈ మూవీలో చరణ్ ఫైట్స్, ఎమోషనల్ పెర్ఫామెన్స్ అద్భుతంగా పండిందని లూకాస్ బ్రావో కితాబిచ్చారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనపై అతడు ప్రశంసలు కురిపించాడు. ఈ ప్రశంసలు చరణ్ కి వరల్డ్ వైడ్ పెరుగుతున్న పాపులారిటీని ఆవిష్కరిస్తుంది. ఇదే హుషారులో అతడు తన తదుపరి చిత్రం గేమ్ ఛేంజర్‌ని వరల్డ్ వైడ్ మార్కెట్లోకి రిలీజ్ చేస్తాడా? అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చరణ్ కి పెరిగిన క్రేజ్ తో ఇతర దేశాల మార్కెట్లలోను జోరు చూపించే వీలుంటుందని అంచనా వేస్తున్నారు. మెల్ బోర్న్‌లో మెరుపులా: రామ్ చరణ్ ప్రస్తుతం మెల్ బోర్న్ పర్యటనలో ఉన్నారు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న 15వ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో రామ్ చరణ్ అంబాసిడర్ ఫర్ ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్ అవార్డును అందుకోనున్నారు. ఈ ప్రతిష్టాత్మక చలనచిత్రోత్సవం ఈరోజు ప్రారంభమై ఆగస్టు 25న ముగియనుంది.

# పవన్ కళ్యాణ్ తో ఆధ్య సెల్ఫీ రేణు దేశాయ్ ఎం చెప్పారంటే..



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో జెండా వందనం వేడుకలో పాల్గొన్నారు. మంత్రి హెూదాలో మొదటిసారిగా అధికారికంగా పవన్ కళ్యాణ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు పవన్ కళ్యాణ్ కూతురు ఆధ్య కూడా హాజరైంది. జెండా వందనం తర్వాత తన తండ్రి పవన్ కళ్యాణ్ తో ఆధ్య స్టేజ్ పైనే సెల్ఫీ తీసుకుంది. తండ్రి కూతురు సెల్ఫీ దిగుతున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిని రేణు దేశాయ్ తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఫోటోపై తన అభిప్రాయాన్ని పంచుకుంది. ఆధ్య ఇండిపెండెంట్స్ డే వేడుకలలో పాల్గొనడం వెనుక రీజన్ కూడా రేణు దేశాయ్ ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తెలియజేశారు. ఇండిపెండెంట్స్ డే వేడుకలలో తన తండ్రితో పాల్గొనడానికి వెళ్తానని ఆధ్య అడిగింది. తండ్రితో కలిసి స్పెండ్ చేసే అవకాశం ఆధ్యకి ఉ ంది. అందుకే వెళ్ళమని చెప్పాను. అలాగే డిప్యూటీ సీఎం స్థానంలో ఉన్న తండ్రిని దగ్గర నుంచి చూసే అవకాశం ఆధ్యకి లభించింది. వారిని అలా చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. ప్రజల కోసం తన తండ్రి చేస్తున్న సేవలను ఆధ్య దగ్గరుండి చూసి అర్థం చేసుకుంటుంది. ఆయన ఎంత బాధ్యతగా ఉంటారో ఆధ్య తెలుసుకుంటుంది అంటూ రేణు దేశాయ్ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ గురించి రేణు దేశాయ్ గొప్పగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో ఫ్యాన్స్ కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ఆధ్య కలిసి సెల్ఫీ తీసుకుంటున్న ఫోటోని అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఆ హ్యాపీ మూమెంట్ ని పంచుకుంటున్నారు. గతంలో అకిరా నందన్ కూడా పవన్ కళ్యాణ్ ఎన్నికలలో గెలిచిన తర్వాత ఎక్కువ రోజులు స్పెండ్ చేశాడు. పవన్ కళ్యాణ్ ఎక్కిడికి వెళ్లిన కొడుకుని కూడా వెంట తీసుకొని వెళ్లారు. అకిరా నందన్, ఆధ్య ఇద్దరు కూడా పవన్ కళ్యాణ్ ప్రయాణంలో ఏదో ఒక విధంగా భాగం అవుతున్నారు.


**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com